# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం

సంపుటి: 3 సంచిక: 116 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శనివారం, జనవరి 24 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


**పంచాంగం - 24 జనవరి 2026 - శనివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
మాఘ మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:53
సూర్యాస్తమయం - సా. 6:02
తిథి - పంచమి రా. 1:44ం వరకు
తరువాత షష్ఠి
సంస్కృత వారం - భృగు వాసరః
నక్షత్రం - పూర్వాభాద్ర మ. 2:21 వరకు
తరువాత ఉత్తరాభాద్ర
యోగం - పరిఘ మ. 3:50 వరకు
కరణం - బవ మ. 2:07 వరకు, బవ మ. 2:07 వరకు
వర్జ్యం - రా. 12:01 నుండి రా. 1:36 వరకు
దుర్ముహూర్తం - ఉ. 9:07 నుండి ఉ. 9:51 వరకు, మ. 12:50 నుండి మ. 1:34 వరకు
రాహుకాలం - ఉ. 11:04 నుండి మ. 12:28 వరకు
యమగండం - మ. 3:15 నుండి సా. 4:39 వరకు
గుళికాకాలం - ఉ. 8:16 నుండి ఉ. 9:40 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:17 నుండి ఉ. 6:05 వరకు
అమృత ఘడియలు - ఉ. 6:59 నుండి ఉ. 8:35 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:05 నుండి మ. 12:50 వరకు

# వ్యవసాయం ఓ విజ్ఞానం

## జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు

### సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు



**సూర్యాపేట,జనవరి 23 :** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో

మిగతా2లో...



# తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

**తిరువనంతపురం:జనవరి 23:**

మూడు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఓ ప్యాసింజెర్ రైలును ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ రైళ్లను స్టార్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తిరువనంతపురం నుంచి చర్లపల్లి వరకు వచ్చే అమృత్ భారత్ రైలును కూడా ప్రారంభించారు. దీనితో పాటు నాగర్‌కోయిల్-మంగుళూరు, తిరువనంతపురం-తాంబరం మధ్య కొత్త అమృత్‌భారత్ రైళ్లు నడవనున్నాయి. త్రిసూరు నుంచి గురువాయూర్ మధ్య నడిచే ప్యాసింజెర్ రైలును కూడా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి.చర్లపల్లి నుంచి అమృత్‌భారత్ రైలు ప్రతి మంగళవారం ఉదయం 7.15 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ రైలు బుధవారం మధ్యాహ్నం 12.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఇక తిరువనంతపురం నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 5.30 నిమిషాలకు రైలు బయలుదేరుతుంది. గురువారం రాత్రి 11.30 నిమిషాలకు ఆ రైలు చర్లపల్లి చేరుకుంటుంది.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు



**న్యూఢిల్లీ,జనవరి 23 :** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర

మిగతా2లో...



# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

### ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం

### కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు

**కరీంనగర్,జనవరి 23 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడు తోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల

మిగతా2లో...

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు




**గుంటూరు,జనవరి 23 :** తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు.

మిగతా2లో...

# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

### మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు

### నిందితుల్లో 12మంది టిటిడి ఉద్యోగులు



2లో

# చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

- ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ
- సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడి



2లో

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

### సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు

### రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా

### కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం

### మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు



2లో

# సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

### లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు

### లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 23 :** లీకులను ఎవ రూ నమ్మొద్దు..ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు.లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తు న్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల

మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**హైదరాబాద్,జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

# ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

**కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి**

**జాగ్రత్తగా వాహనాలు నడపాలి**

**సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ**

**హైదరాబాద్,జనవరి 23** :మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు.



సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో ట్యాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క - సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు.రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

# సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చే ందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలి టిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శిం చారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబం ధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికా రులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నిం చానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపా రు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబ ట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**హైదరాబాద్,జనవరి 23 :** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

**అమరావతి,జనవరి 23 :**తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమీషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది.


TO-DAY TELANGANA Telugu News Paper

టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మహాజాతరకు నిరంతర విద్యుత్

**మూడు 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నుంచి సరఫరా**
**ప్రమాదాల నివారణకు 11కేవీ, 33కేవీ లైన్‌లకు కవర్డ్ కండక్టర్స్**
**కార్పొరేట్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ**
**విధుల్లో 350 మంది సిబ్బంది**



**ములుగు:** మేడారం జాతరలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు రూ.5కోట్ల నిధులతో ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈనెల 28నుంచి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర పరసరాల్లో ఎటు చూసినా విద్యుత్ కాంతులు జిగేల్ అంటున్నాయి. జాతరను సక్సెస్ చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఐదు రోజులు నిర్విరామంగా విధులు నిర్వహించేందు కు సిద్ధమవుతున్నాయి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సత్వరమే పునరుద్ధరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.పర్యవేక్షణకు 50 బృందాలుజాతర పరిసరాల్లో ఎలాంటి అంతరాయలు లేకుండా ముందస్తుగా నివారించడంతోపాటు అనుకోకుండా అంతరా యం ఏర్పడితే సత్వరమే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందు కు 50 బృందాలను సిద్ధం చేశారు. జాతర పరిధిలో 193 ట్రాన్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా, కొత్తగా నార్లాపూర్‌లో రూ.2.50 కోట్లతో 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. వీటి ని రన్ చేసేందుకు ఆపరేషన్, ప్రాజెక్టు డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఇద్దరు సీజీఎంలు, ఏడుగురు డీఈలు, 20 మంది ఏడీఈ లు, 150మంది ఇంజనీర్లు, మెంటెనెన్స్ సిబ్బంది కలిపి 350 మంది వరకు విధుల్లో నిమగ్నం కాబోతున్నట్లు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం వెల్లడించింది. నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లకు ఒక బృందం చొప్పున(ఏఈ, ముగ్గురు ఆపరేషన్ సిబ్బంది) పర్యవేక్షించనుంది. 33 కేవీ లైన్స్ పర్యవేక్షణకు తాడ్వాయి, పస్రా, గోవిందరావుపేట, చెల్పూర్, ఏటూరునాగా రం, కమలాపూర్, ములుగు సబ్‌స్టేషన్‌ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా మని, ఇవే ప్రాంతాల్లోని ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్‌ల వద్ద విద్యుత్ సరఫరా పర్యవేక్షించేందుకు 20 మంది ఇంజనీర్లు, ఆపరేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామ న్నారు. అత్యవసర పనుల కోసం సామగ్రిని తరలించేందు కు 30 వాహనాలను కేటాయిం చారు.విద్యుత్ వోల్టేజీ, ఫీడర్ లోడ్, అంతరా యాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కాడా ద్వారా పర్యవేక్షించనున్నారు. దీనికోసం ఇప్పటికే మేడారంలోని రెండు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రియల్ టైం ఫీడం మేనేజింగ్ సిస్టం(ఆర్‌టీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలి



**హైదరాబాద్ :**రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆస్ బలపరిచిన అభ్యర్థు లు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్?మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కన్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు.జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆరస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు సంచలన వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తాజాగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విచారణకు హాజరైన నేపథ్యంలో.. ఆ పార్టీ నేత ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అనేది నేరం కాదని.. అది చట్టబద్ధమైన ప్రక్రియేనని ఆయన పేర్కొనడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు.మీడియాతో మాట్లాడిన ప్రవీణ్ కుమార్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవస్థపై తనదైన విశ్లేషణ చేశారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం పోలీసులు రహస్యంగా ట్యాపింగ్ చేస్తారని.. ఇది స్వాతంత్ర్యం రాకముందు నుండే చట్టబద్ధంగా ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని కూడా మీడియా చూపించారు.గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ట్యాపింగ్ తప్పు కాదని అన్నారని.. మరి ఇప్పుడు ఆయనను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి.. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ కేసును వాడుకుంటోందని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు.. ప్రజల ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారనే ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులను అరెస్ట్ చేయగా.. రాజకీయ నాయకుల విచారణ కొనసాగుతోంది. ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు కూడా విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో డేటా ధ్వంసం చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల సంభాషణలు వినడం వంటి అంశాలపై అధికారులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు.ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైన కేసు అని బీఆరస్ నేతలు విమర్శిస్తున్నారు. రిటైర్ కావడానికి సిద్ధంగా ఉన్న అధికారులను విచారణ బృందంలో చేర్చి.. తమను కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. అధికారులు ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో కాకుండా చట్టబద్ధంగా పనిచేయాలని ఆయన సూచించారు. తమను వేధించే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. వారు ఎక్కడున్నా పట్టుకొస్తామని హెచ్చరించారు. మొత్తానికి.. విచారణ వేగవంతం కావడంతో తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

## చిన్న క్లూతో భద్రాచలం సబ్ రిజిస్ట్రార్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** అవినీతి అధికారుల గుట్టురట్టు చేసేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన నిఘాను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ షేక్ ఖదీర్‌ను ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా ఆయనపై వస్తున్న అవినీతి ఆరోపణలు నిజమని ప్రాథమిక విచారణలో తేలడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.షేక్ ఖదీర్ గతంలో బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిం చారు. ఆ సమయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని.. ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన ఏసీబీ బృందం 2025 జూన్ నెలలో బూర్గంపాడు కార్యాలయంపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. అప్పట్లో దొరికిన ఆధారాలతో ఖదీర్ బ్యాంక్ ఖాతాలపై అధికారులు నిఘా పెట్టారు.తదుపరి విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఖదీర్ తన సొంత ఖాతాకే కాకుండా.. కార్యాలయంలోని ఇతర సిబ్బంది... ప్రైవేట్ వ్యక్తుల బ్యాంక్ ఖాతాల ద్వారా కూడా లంచం సొమ్మును బదిలీ చేయించుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై. రమేశ్ ధృవీకరించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. ఈ నగదు బదిలీలన్నీ అక్రమంగా సంపాదించినవేనని నిర్ధారణ కావడంతో భద్రాచలం ఐటీడీఏ ఆవరణలోని ప్రస్తుత కార్యాలయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు.రిజిస్ట్రేషన్ల విభాగంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. కొందరు అధికారులు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా పని కోసం లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఇందుకోసం అవినీతి నిరోధక శాఖ కేటాయించిన 1064 అనే టోల్ ఫ్రీ నంబర్?ను సంప్రదించవచ్చని తెలిపారు.

# సింగరేణిలో తగ్గుతున్న బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు - అదే కారణమా



**సింగరేణి :**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుతున్నాయి. కొత్త మైన్స్(గనులు) రాకపోవడం, పాత గనుల్లో పురోగతి లేకపోవడంతో సంస్థ అధోముఖంలో పయనిస్తోంది. సింగరేణి బొగ్గు విక్రయాలకు సంబంధించిన ధరలు అధికంగా ఉన్నాయని ఇప్పటికే 20 పరిశ్రమలు ఈ సంస్థ నుంచి కొనుగోళ్లను మానేశాయి.ప్రస్తుతం పవర్ ప్లాంట్లకు బొగ్గు అమ్మకాలే సింగరేణికి కీలకంగా మారాయి. ఈ ప్లాంట్ల యాజమాన్యాలూ అధిక ధరల కారణంగా తప్పుకోవాలని చూస్తున్నట్లుగా సమాచారం. సింగరేణి బొగ్గు విక్రయ ధరలు అధికంగా ఉన్నందువల్ల తమపై అదనపు భారం పడుతోందని జెన్?కో తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది. ఈ కారణంగానే తమ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి వ్యయం అధికంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్? నియంత్రణ మండలి (ఈఆర్?సీ)కి సమర్పించిన నివేదికలోనూ స్పష్టం చేసింది.తగ్గిన అమ్మకాలు : 2021-22 సంవత్సరంలో 65.53 మిలియన్? టన్నుల (ఎంటీ) బొగ్గును సింగరేణి రవాణా చేయగా 2024-25లో అది 65.23 మిలియన్ టన్నులకు తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో గత ఏప్రిల్? నుంచి డిసెంబరు వరకు 9 నెలల్లో 51.47 ఎంటీల ఉత్పత్తి, అమ్మకాలు సాధించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 43.73 ఎంటీలే ఉత్పత్తి చేసి 44.17 ఎంటీల అమ్మకాలను నమోదుచేసింది. గతేడాది ఇదే 9 నెలలతో పోల్చినట్లయితే ఉత్పత్తి 6.69 శాతం, అమ్మకాలు 4.35 శాతం తగ్గాయి.కోల్ ఇండియాతో పోలిస్తే సింగరేణి టన్ను విక్రయ ధర కొన్ని గ్రేడ్?లలో 100 శాతం వరకూ అధికంగా ఉంటోంది. ఎక్కువ ధరలు చెల్లిస్తున్నా నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం లేదని సింగరేణికి జెన్?కో లేఖ రాసింది. నాణ్యత లేని బొగ్గు కారణంగా ప్లాంట్లలో విద్యుదుత్పత్తి తగ్గతుందని, దాంతో పాటు కాలుష్యం అధికంగా వెలువడుతోందని జెన్‌కో ఇంజినీర్లు ఈనాడు-ఈటీవీ భారత్‌కు చెప్పారు.జెన్‌కో సైతం ఫిర్యాదు : జాతీయ విద్యుదుత్పత్తి సంస్థ (ఎన్టీపీసీ) కూడా సింగరేణి బొగ్గు ధర అధికంగా ఉందని, కోల్ ఇండియా లేదా మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి తమకు సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని కేంద్ర బొగ్గు శాఖను కోరినట్లుగా విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల దిల్లీలో ఈ శాఖ నిర్వహించిన జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థల సమావేశంలో సింగరేణి పనితీరు, నాసిరకం బొగ్గు ఉత్పత్తి, అధిక ధరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఓ అధికారి 'ఈనాడు'కు చెప్పారు.తగ్గిన డిమాండ్ ఉత్పత్తి : సౌర, పవన, జల విద్యుదుత్పత్తి క్రమంగా పెరిగి బొగ్గుకు డిమాండ్ పడిపోతోంది. సింగరేణి బొగ్గు ధరలు అధికం గా ఉంటున్నాయని పరిశ్రమలు అనాశక్తి చూపుతున్న ట్లుగా తెలుస్తోంది. దీంతో బొగ్గు ధరలు కొంత తగ్గించి సంస్థ ఇబ్బందు లు ఎదుర్కుంటోంది. 2023-24లో సంస్థ 6.90 కోట్ల టన్నుల బొగ్గును రవాణా చేయగా, మరుసటి ఏడాది 38 లక్షల తగ్గి టర్నోవర్ పడిపోయింది.కార్మికులు పూర్తి స్థాయిలో పని చేయకపోవడం వల్ల కూడా ఉత్పత్తి తగ్గడానికి మరో కారణంగా తెలుస్తోంది. ఉదాహరణకు 2018-19లో ఒక ఉద్యోగి పని చేసే రోజువారీ షిఫ్ట్‌లో సగటున 6.23 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా, 2024-25లో అది 5.41 టన్నులకు పడిపోయింది.

## బీసీ మహిళ నాడు ఎస్టీ కోటాలో ఎంపీటీసీ , నేడు సర్పంచ్‌గా ఎన్నిక.





**టేక్మాల్ :** అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా సమన్యాయం జరగాలనే సదుద్దేశంతో భారత రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు అర్హులైన వారు వినియోగించుకుని లబ్ధిపొందుతుంటే..అనర్హులు కొందరు అక్రమ మార్గంలో రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు కేటాయించిన స్థానంలో బీసీ వర్గానికి చెందిన ఓ మహిళ పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందడమే ఇందుకు నిదర్శనం. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎస్టీలకు కేటాయించబడింది.అయితే ఆ స్థానంలో బీసీ మహిళ ఎస్టీ సర్టిఫికెట్?తో ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందింది. దీంతో అసలైన సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందంటూ అందోల్ నియోజకవర్గం బంజారా సేవాలాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ముడావత్ శ్రీనివాస్ సాక్ష్యాలతో సహా అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా రాంబాయి చదువుకున్న పాఠశాల నుంచి తీసుకున్న సమాచారంతో బీసీ కులానికి చెందినట్లుగా గుర్తించి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాల క్రితం పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన రాంబాయి (బీసీ) వెంకటాపూర్ గ్రామం ఎస్టీ సామాజిక వర్గం ఎరుకల కుటుంబానికి చెందిన వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో ఎల్లంపల్లి స్థానం ఎస్టీ మహిళకు కేటాయించారు.వెంకటాపూర్ గ్రామం ఎల్లంపల్లి ఎంపీటీసీ పరిధిలోకి వస్తుంది. అయితే ఈ స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. దీంతో రాంబాయి భర్త ఎస్టీ కావడంతో తన భార్యకు సైతం ఎస్టీ కులం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి 2017 సెప్టెంబర్ 8వ తేదీన సర్టిఫికెట్?ను తీసుకున్నారు. అక్రమంగా తీసుకున్న కులం సర్టిఫికెట్?తో ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందారని ఆరోపించారు. అలాగే ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కేటాయించబడింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ఒక టీవీ సీరియల్ లా ఉంది



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సాగుతున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ విచారణ అంతా ఒక ముగింపు లేని టీవీ సీరియల్?లా సాగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విషయంలో కేవలం నాటకాలు ఆడుతోందని, అసలైన నిందితులను పట్టుకోవడంలో వెనకాడుతోందని విమర్శించారు. తప్పు చేసిన వారిని శిక్షించాలనే పట్టుదల ప్రభుత్వానికి లేదని ఆయన ఆరోపించారు.ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ పాత్రపై సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారని, ఆయన చేసిన పనుల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్లుగా కేటీఆర్ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. దేశ భద్రత కోసం చేసే ట్యాపింగ్?కు, తెలంగాణలో జరిగిన అక్రమ ట్యాపింగ్?కు అస్సలు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో మావోయిస్టుల పేరు చెప్పి హీరోయిన్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, చివరకు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని సంజయ్ ఆరోపించారు. సిట్ విచారణలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, వారికి ప్రభుత్వం స్వేచ్ఛనివ్వడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఇప్పటివరకు ఒక్క రాజకీయ నాయకుడిని కూడా అరెస్ట్ చేయలేకపోయారని విమర్శించారు.ఒకవేళ ఇప్పుడు తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులైన కేసీఆర్ కుటుంబ సభ్యులపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకునేవాళ్లమని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. తప్పు చేసిన నాయకులను, అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## మునుగోడులో టెన్షన్ టెన్షన్





**హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పిన టైమింగ్స్ మేరకే మద్యం దుకాణాలు నడుపాలని వైన్ షాప్ యజమానులు, ఎక్సైజ్ అధికారులతో రాజగోపాల్ రెడ్డి అనుచరులు వాగ్వాదానికి దిగారు. సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూర్ మండల కేంద్రాల్లో వైన్స్ షాప్స్ ముందు కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఆదేశాల మేరకు మధ్యాహ్నం ఒకటి తర్వాతనే వైన్సులు తెరవాలని మద్యం దుకాణాల యజమానులను కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కాగా, మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. సంస్థాన్ నారాయణపూర్‌లో రాజగోపాల్ రెడ్డి అనుచరులు మూసివేసిన వైన్ షాపులను అధికారులు శుక్రవారం దగ్గరుండి తెరిపించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పహారాలో ఉదయం నుండి మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి.

# ప్రభుత్వ కార్యాలయంగా టీ హబ్ 3రి కార్యాలయాలు తరలింపు





**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సొంత బిల్డింగుల్లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. పొదుపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం వల్ల వాటికి భారీ మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా అద్దెల రూపంలో వృథా అవుతున్న ప్రజాధనాన్ని ఆదా చేయాలంటూ హైదరాబాద్ నగరంలోని చీఫ్ ఇంజినీర్ (ఆర్ అండ్ బీ) సమర్పించిన నివేదిక ఆధారంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ఈక్రమంలోనే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రైవేటు భవనాల్లో ఉన్న 39 ఆఫీసులను ప్రభుత్వ బిల్డింగుల్లోకి తరలించాలంటూ సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ జాబితాలో ఐటీ, పర్యావరణం, రవాణా, రెవెన్యూ, అటవీ, యువజన సర్వీసులు, పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ, మైనారిటీ వెల్ఫేర్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. వీటిని అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే.. బైరామల్‌గూడ, బోవరంపేట, హయత్‌నగర్ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ ఆఫీసులతో పాటుగా.. రామచంద్రాపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీస్, ల్యాబ్‌లను. ఎర్రమంజిల్?లోని పాత ఆరండ్‌బీ ఆఫీసు బిల్డింగ్, మొజాంజాహి మార్కెట్‌లోని తుల్జా గూడా కాంప్లెక్స్‌లోకి మారుస్తున్నారు. వీటితో పాటు బర్కత్‌పురాలో ఉన్న తెలంగాణ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ఆఫీసును కూడా. కూడా మొజాంజాహి మార్కెట్, హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్‌లో కేటాయించిన భవనంలోకి మార్చనున్నారు. ప్రైవేటు భవనాల నుంచి ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వ ఆఫీసుల్లో ఎక్కువ శాతం కార్యాలయాలను.. తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన ఖాళీ భవనాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వీటితో పాటు.. ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే.. ఆర్థిక అసిస్టెంట్ పెన్షన్ పేమెంట్ ఆఫీసుల అడ్రెస్‌లు కూడా మారనున్నాయి.ప్రస్తుతం మోతీగల్లీ, నారాయణగూడ, తార్నాక, చాంద్రాయణగుట్ట వంటి వేర్వేరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆఫీసులన్నింటినీ.. నాంపల్లి ప్రాంతానికి మార్చనున్నారు. ఈ ఏరియాలోని గాంధీ భవన్ పక్కన ఉన్న 'గృహకల్ప' కాంప్లెక్స్‌లోకి ఈ పెన్షన్ పేమెంట్ కార్యాలయాలను తరలించనున్నారు. వీటితో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాంపల్లిలో ఉన్న కార్యాలయాన్ని బషీర్‌బాగ్, షక్కర్ భవన్ బిల్డింగ్‌లోకి మారుస్తున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# తాడిపత్రిలో హైటెన్షన్ పోలీసుల ఆధీనంలో కాలేజీ గ్రౌండ్



**అనంతపురం, జనవరి 23:** తాడిపత్రిలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య వర్గ పోరు తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు సవాళ్లు, ప్రతి సవాళ్లతో అక్కడ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమని జేసీ ప్రభాకర్ రెడ్డికి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇప్పటికే బహిరంగ సవాల్ విసిరారు. ఈ ఛాలెంజపై జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. మీ ఇంటి వద్దే చర్చకు సిద్ధమని పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. దీంతో తాడిపత్రిలో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు నేతల నివాసాల మధ్యనున్న కాలేజీ గ్రౌండ్‌ను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా.. ఆ గ్రౌండ్‌లో ఉన్న రాళ్ల డంప్‌ను ఇప్పటికే తొలగించారు. అలాగే పట్టణంలో ఆయా చోట్ల భారీగా మోహరించారు పోలీసులు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు.

# విషాదం పురుగులమందు తాగి కుటుంబం ఆత్మహత్య



**పార్వతీపురం మన్యం, జనవరి 23:** జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటు చేసుకుంది. జియ్యమ్మ వలస మండలం వనజ గ్రామంలో ఓ కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గ్రామానికి చెందిన మధు, సత్యవతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఏం కష్టం వచ్చిందో ఏమో తెలియదు గానీ గత రాత్రి ఆ కుటుంబ సభ్యులంతా పురుగుల మందు సేవించి బలవర్మరణానికి పాల్పడింది. శుక్రవారం ఉదయం ఆ ఇంటి నుంచి ఎవరూ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఇంట్లోకి వెళ్లి చూడగా.. మధు కుటుంబ సభ్యులు విగతజీవులుగా పడిఉన్నారు. ఈ ఘటనలో మీనక మధు(35), అతని భార్య సత్యవతి(30), వారి కుమారుడు మోష(4) మృతి చెందగా.. కుమార్తె ఆయోష పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులా లేక మరే ఇతర కారణాల వల్ల ఆ కుటుంబం ఈ అఘాయిత్యానికి పాల్పడింది అనే కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనతో స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నంద్యాల విజయ డెయిరీ ముగ్గురు డైరెక్టర్ల ఎన్నికలో ట్విస్ట్




**కర్నూలు జిల్లా, జనవరి 23:** నంద్యాల విజయ డెయిరీకి సంబంధించిన మూడు డైరెక్టర్ల ఎన్నికలో ట్విస్ట్ చోటుచేసుకుంది. శాంతి భద్రతల దృష్ట్యా ఎన్నికలను వాయిదా వేయాలని పోలీసులు అంటున్నారు. అయితే శాంతినగరం సొసైటీ అధ్యక్షురాలు గంగుల ప్రమీల రాణి నామినేషన్ వేసేందుకు వచ్చారు. ఎన్నికలు వాయిదా వేస్తున్నారని తెలియడంతో ఆమె డెయిరీ వద్దే కూర్చుండి పోయారు. ఎన్నికలు జరపకుండా ఆలస్యం చేయడంపై సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నిస్తున్నారు. కోర్టు ఆదేశాలు లేనిదే నామినేషన్ ప్రక్రియ వాయిదా వేయడం కుదరదని ఎన్నికల అధికారి హరిబాబు అంటున్నారు. కాగా.. శుక్రవారం మూడు డైరెక్టర్ల పదవులకు సంబంధించి నామినేషన్ల స్వీకరణతో పాటు పరిశీలన కూడా జరగాల్సి ఉంది. విజయ డెయిరీలోని మేనేజింగ్ డైరెక్టర్ పరిపాలన భవన్‌లో ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నామినేషన్? దాఖలు.. ఆ తర్వాత 3:00 గంటలకు పరిశీలన పక్రియ జరగాల్సి ఉండింది. శాంతి భద్రతల దృష్ట్యా ఎన్నికలను వాయిదా వేయాలని పోలీసులు అంటుండటంతో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సజావుగా ఎన్నికల ప్రక్రియ సాగుతుందా లేక వాయిదా పడుతుందా. అనే సందేహాలు నెలకొన్నాయి.

# టీటీడీకి హైదరాబాద్ సంస్థ రూ.2.50 కోట్లు విరాళం



**తిరుమల :** హైదరాబాద్ కు చెందిన పి.ఎల్.రాజు కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం టీటీడీలోని వివిధ ట్రస్టులకు రూ.2.50 కోట్లు విరాళంగా అందించింది. శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.75 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.75 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.50 లక్షలు, శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు, శ్రీవేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధి రాజ గోపాల రాజు రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు

# కల్తీ నెయ్యి వ్యవహారం 36 మందిపై సీబీఐ ఛార్జ్‌షీట్

**అమరావతి, జనవరి 23:** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు



చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది. ఫలితంగా శ్రీవారి ప్రసాదం లడ్డూ నాణ్యత దెబ్బతిన్న దని.. అప్పట్లో భక్తులు దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించు కోలేదని సిట్ పేర్కొంది. ఎవరెవరికి ఎంత కమీషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరిం చినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.

# అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మారుస్తాం


**అమరావతి, జనవరి23:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 233, 234వ ఎసల్‌బీసీ సమావేశం శుక్రవారం జరిగింది. ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.¯ ఒన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడి ంచారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని.. అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద,



ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు. టిడ్కో ఇళ్లకు రుణాలు ఇవ్వాలి. ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. టిడ్కో ఇళ్ల విషయం లో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు. 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్?తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటు ందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మాయమాటలతో రూ.2.14 కోట్లు కొట్టేసి - లాభం కింద రూ.613 ట్రాన్స్‌ఫర్ చేసి

**హైదరాబాద్:** ముందు పెట్టుబడి పెట్టమని చెప్పి ఒప్పిస్తారు. తర్వాత కొంత లాభాలు చూపించి నమ్మిస్తారు. మరింత పెట్టుబడులు పెడితే లాభాలు భారీగా వస్తాయంటూ మాయమాటలతో వంచిస్తారు. ఫోన్‌లో డిజిటల్ క్యాష్ కనిపిస్తున్నాయని నమ్మి, విత్‌డ్రా చేస్తే మాత్రం డబ్బులు బయటకు రావు. అప్పుడు గానీ అర్థం కాదు మనం మోసపోయామని. ఇలా వేర్వేరు ఉదంతాల్లో సైబర్? నేరగాళ్లు ఇద్దరి నుంచి రూ.కోట్లు కొల్లగొట్టారు. ఇందుకు సామాజిక మాధ్యమాలు వేదికగా మారాయి. రూ.2.14 కోట్లు కొట్టేశారు : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి టీఎన్?జీవో కాలనీకి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ (44) నుంచి రూ.2.14 కోట్లు కొట్టేశారు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. అతనితో గత ఏడాది డిసెంబరులో సైబర్? నేరగాళ్లు సామాజిక మాధ్యమాల ద్వారా ఓ మహిళలా పరిచయం పెంచుకున్నారు. తాను స్టాక ట్రేడింగ్ ద్వారా బాగా లాభాలు సంపాదిస్తున్నట్లు 'ఆ మహిళ' మాయమాటలతో నమ్మించింది. లాభాలు వస్తున్నాయని నమ్మి : అనంతరం సైబర్ నేరగాళ్లు ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించారు.



డిసెంబరు 12న తొలిసారి రూ.31.5 లక్షలు పెట్టుబడిపెట్టగా లాభాలు చూపించారు. మరిన్ని పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని చెప్పగా, అతను రెండోసారి రూ.42.27 లక్షలు బదిలీ చేశారు. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా, లాభంలో 30 శాతం పన్ను యూఏఈ ప్రభుత్వానికి కట్టాల్సి ఉందని, మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సూచించారు. యాప్?లో వర్చువల్‌గా కనిపించే లాభాలను నమ్మిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆఫీసులో తోటి ఉద్యోగుల నుంచి రూ.90 లక్షల రుణం తీసుకుని పంపారు. ఆస్తులు అమ్మి మరీ ఇన్వెస్ట్‌మెంట్ : కుటుంబసభ్యుల దగ్గర నగదు తీసుకోవడంతో పాటు కొన్ని ఆస్తులు అమ్మి మొత్తంగా 8 దఫాల్లో రూ.2.14 కోట్లు పంపారు. అయితే డబ్బు విత్?డ్రా కోసం ప్రయత్నించగా, అదనంగా రూ.68 లక్షలు కట్టాలని చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించారు. ఆ 'మహిళ' ఫొటోను ఇంటర్నెట్‌లో వెతగ్గా, ఓ సామాజిక మాధ్యమ ప్రొఫైల్? నుంచి సేకరించినట్లు తేలింది. ఈ మేరకు నకిలీ ప్రొఫైల్? సృష్టించి మోసం చేసినట్లు తెలుసుకొని సైబరాబాద్? పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలో బాధితుడికి లాభం కింద కేవలం రూ.613 బదిలీ చేయడం గమనార్హం.

# ఏపీ సీఎం చంద్రబాబుకు రైతుల గోస పట్టదు : మాజీ మంత్రి పేర్ని నాని

**అమరావతి :** ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏనాడు రైతుల గురించి ఆలోచించలేదని , రైతుల సమస్యలను పట్టించుకోరని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బ్రిటీషర్స్ చేపట్టినే భూ సర్వే నే నేటికి కొనసాగుతు వచ్చిందని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్? జగన్? సమగ్ర భూ సర్వ చేపట్టి రైతులకు పట్టా పుస్తకాలు అందజేశారని వెల్లడించారు. భూముల కొలతల కోసం గ్రామ సర్వేయర్లు అందుబాటులోకి తీసుకొచ్చామని, డ్రోన్ల సహాయంతో డాటాను సేకరించామని తెలిపారు. సుమారు 6వేల గ్రామాల్లో సర్వేను పూర్తి చేసి పట్టాలు అందించిన ఘనత జగన్?కు దక్కుతుందని పేర్కొన్నారు. పట్టా పుస్తకాలపై జగన్? ఫోటో ఉండడం వల్ల రైతులకు తెలియకుండానే వారి



భూములను విక్రయించుకునేందుకు వైఎస్? జగన్? కుట్రలు చేస్తున్నారని నాటి ప్రభుత్వాన్ని బదనాం చేశారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఎకరానికి కూడా సర్వే జరుపలేదని వెల్లడించారు. వైసీపీ హయాంలో వాడిన పరికరాలనే చంద్రబాబు ఎంతుకు వాడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని, ఆటవిక సమాజంలోకి పయనిస్తున్నారని మండిపడ్డారు. అదృష్టం బాగుండి అనగాని మంత్రి అయ్యారని తెలిపారు.

# క్రెడిట్ కార్డు వడ్డీలపై నియంత్రణ ఉంచండి

**అమరావతి :** క్రెడిట్ కార్డు అనేది నిత్యావసరంగా మారిపోయింది. గతంలో తక్కువే కానీ.. ఇప్పుడు చాలా మంది ఉపయోగిస్తున్నారు. క్యాష్ బ్యాక్, రివార్డు పాయింట్లు కారణం ఏదైతేనేం.. క్రెడిట్ కార్డు వాడకమనేది గతంతో పోలిస్తే చాలా పెరిగిపోయింది. అయితే క్రెడిట్ కార్డు వాడేవారిని ఇబ్బందిపెట్టే సమస్య క్రెడిట్ కార్డు వడ్డీ రేటు. ఒక్కో బ్యాంక్ ఒక్కో రకంగా క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లను వసూలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లపై నియంత్రణ ఉంచాలంటూ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు దగ్గుబాటి పురందేశ్వరి వినతిపత్రం సమర్పించారు. అమెరికా తరహాలోనే




మన దేశంలోనూ క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లపై పరిమితి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మన దేశంలో క్రెడిట్ కార్డ్ వినియోగదారులపై 24 శాతం నుంచి 48 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని.. కొన్ని చోట్ల 55 శాతానికి పైగా వార్షిక వడ్డీ రేట్లు, పెనాల్టీ ఛార్జీలు విధించడం సాధారణ ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. వినియోగదారులను దోపిడీ రుణ విధానాల నుంచి రక్షించడమే లక్ష్యంగా అమెరికాలో, అక్కడి ప్రభుత్వం క్రెడిట్ కార్డ్ వడ్డీ రేట్లను గరిష్ఠంగా 10శాతానికి పరిమితం చేయాలనే ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చిందని పురందేశ్వరి వినతి పత్రంలో పేర్కొన్నారు. మన దేశం కూడా అమెరికా తరహాలో క్రెడిట్ కార్డ్ వడ్డీ రేట్లు , పెనాల్టీ ఛార్జీలపై గరిష్ఠ పరిమితి విధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# హైకోర్టు న్యాయమూర్తితో సీనియర్ లాయర్ వాగ్వాదం సుప్రీం కోర్టు సీరియస్



**ఝార్ఖండ్:** హైకోర్టు ఇచ్చిన కోర్టు ధిక్కార నోటీసులను సవాలు చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన సీనియర్ అడ్వొకేట్ మహేశ్ తివారీపై సర్వోన్నత న్యాయస్థానం తాజాగా సీరియస్ అయ్యింది. నన్నేమి చేయగలిగారని ఝార్ఖండ్ కోర్టుకు పరోక్షంగా చెప్పేందుకే మహేశ్ తివారీ ఈ పిటిషన్ వేసినట్టు ఉందని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. 'ఆయన క్షమాపణలు చెప్పాలంటే చెప్పుకోవచ్చు. అలా కాకుండా తన ధిక్కార స్వరాన్ని వినిపిద్దామనుకుంటే సరే.. మేము ఇక్కడే ఉన్నాం. అప్పుడు చెబుతాము' అంటూ సీరియస్ అయ్యారు. అయితే, న్యాయవాది క్షమాపణలు చెప్పిన పక్షంలో వాటిని సహృదయంతో పరిగణించాలని ఝార్ఖండ్ హైకోర్టుకు కూడా సూచించారు అసలేం జరిగిందంటే.ఝార్ఖండ్‌కు చెందిన ఓ మహిళ రూ.1.30 లక్షల మేర విద్యుత్ బిల్లులు బాకీ పడ్డారు. దీంతో, విద్యుత్ కనెక్షన్?ను అధికారులు కట్ చేశారు. ఈ వివాదం చివరకు హైకోర్టుకు చేరింది. మహిళ తరపున న్యాయవాది మహేశ్ తివారీ తన వాదనలు వినిపించారు. కనెక్షన్ పునరుద్ధరణ కోసం తన క్లైంట్ రూ.25 వేలు చెల్లించేందుకు సిద్ధమేనని మహేశ్ తివారీ కోర్టుకు తెలిపారు. అయితే, మునుపటి కోర్టు తీర్పుల ప్రకారం, బాకీలో కనీసం 50 శాతం చెల్లించాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. చివరకు రూ.50 వేల చెల్లించేందుకు మహేశ్ తన క్లైంట్‌ను ఒప్పించడంతో వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది.అయితే, మహేశ్ తన వాదనలు వినిపించిన తీరుపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. మరో కేసుపై విచారణ ప్రారంభించే ముందు న్యాయమూర్తి మాట్లాడుతూ మహేశ్ వాదించిన తీరుపై దృష్టిసారించాలని అక్కడే ఉన్న ఝార్ఖండ్ హైకోర్టు బార్ కౌన్సిల్ ఛైర్మన్‌కు సూచించారు. దీంతో, మహేశ్ తివారీ బెంచ్ వద్దకు వచ్చి న్యాయమూర్తి వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'నేను నా శైలిలో వాదనలు వినిపిస్తాను. మీరు సూచించిన మేరకు కాదు. ఆ విషయాన్ని మర్చి పోవద్దు.. ఏ లాయర్‌నూ అవమానించేలా కామెం ట్స్ చేయొద్దు..' అని అన్నారు. 'కోర్టు అన్యాయం చేస్తోందని మీరు అనొచ్చా' అని న్యాయమూర్తి ప్రశ్నించారు.అయితే, తాను అలా అనలేదని మహేశ్ తేల్చి చెప్పారు. కావాలంటే విచారణ రికార్డింగ్‌ను సమీక్షించొచ్చని తెలిపారు. మరో లాయర్ ఆ కామెంట్ చేశారని చెప్పారు. 'ఒక్కసారి రికార్డు చూడండి యువర్ లార్డ్?షిప్.. నేను అలా అనలేదు. నేను నా శైలిలో వాదనలు వినిపిస్తా. దయచేసి.. పరిధి దాటొద్దు! 40 సంవత్సరాలుగా నేను ఈ వృత్తిలో ఉన్నా' అని మహే శ్ తివారీ వాదించారు. దీంతో, ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులను జారీ చేసింది.

# ప్రధాని మోదీగొప్ప వక్రీకారుడు గాంధీని మర్చిపోయేలా చేస్తున్నారు నేతాజీ జయంతి వేళ కాంగ్రెస్ విమర్శలు



**న్యూ ఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీని దేశంలోనే 'అత్యంత గొప్ప చరిత్ర వక్రీకారుడు' అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా శు క్రవారం ఆయన ప్రధానిపై అనేక విమర్శల్ను చశారు. గత నెలలో పార్లమె ంటు వేదికగా 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చలో మోదీ చరిత్రను వక్రీకరించారని, రవీంద్రనాథ్ ఠాగూర్?కు అపఖ్యాతి తెచ్చేలా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. అంతేకా కుండా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా, జాతిపిత మహాత్మా గాంధీ జ్ఞాపకాలను, వారసత్వాన్ని మోదీ తుడిచిపెట్టేస్తు న్నారని ఆరోపిం చారు.అసలేం జరిగింది?జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ప్రధానిపై విరుచుకుపడ్డారు. "గత నెలలో పార్లమెంటులో జాతీయ గేయంపై చర్చ జరిగింది. ఆ సమయంలో ప్రధాని, ఆయన సహచరులు వాస్తవాలను వక్రీకరించారు. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడారు. కానీ చివరికి వారి బండారం బయటపడింది. ప్రధాని ఉద్దేశపూర్వకంగానే చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారు. అందుకే ఆయన దేశంలోనే 'గ్రేటెస్ట్ డిస్టోరియన్' (చరిత్రను వక్రీకరించేవాడు)" అని జైరాం రమేశ్ ఘాటుగా విమర్శించారు.నేతాజీ పాత్రను దాచిపెట్టారనేతాజీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని జైరాం రమేశ్ కొన్ని చారిత్రక అంశాలను ప్రస్తావించారు. "1937లో వందేమాతరం గీతంలోని తర్వాతి చరణాలపై ఒక వివాదం నడిచింది. ఆ వివాదాన్ని పరిష్కరించడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. కానీ పార్లమెంటు చర్చలో ప్రధాని మోదీ ఈ విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే దాచిపెట్టారు. ప్రజలకు నిజాలు తెలియకుండా చేశారు" అని ఆరోపించారు.జనగణమన, జై హింద్‌నేతాజీకి సంబంధించిన మరికొన్ని ఆసక్తికర విషయాలను ఆయన గుర్తు చేశారు. ప్రముఖ చరిత్రకారుడు, నేతాజీ మనవడు సుగత బోస్ రాసిన విషయాలను జైరాం రమేశ్ ఉదాహరించారు. 1942 నవంబర్ 2న బెర్లిన్?లో 'ఫ్రీ ఇండియా సెంటర్'ను నేతాజీ ప్రారంభించారు. అక్కడే ఆయన 'జనగణ మన'ను జాతీయ గీతంగా ఎంపిక చేశారు. అలాగే 1943 అక్టోబర్ 2న సింగపూర్‌లో ఆజాద్ హింద్ ప్రభుత్వ నినాదంగా 'జై హింద్'ను ఎంచుకున్నారు. "దురదృష్టవశాత్తు ప్రధాని మోదీ గానీ, ఆయన పార్టీ నేతలు గానీ ఎప్పుడూ 'జై హింద్' అనే నినాదాన్ని నోటితో పలకరు. స్వాతంత్ర్య సమరయో ధుల స్ఫూర్తిని వారు విస్మరిస్తున్నారు" అని విమర్శిం చారు.' మహాత్ముడిని చంపేస్తున్నారు'గాంధీజీ వారసత్వంపై మోదీ సర్కార్ దాడి చేస్తోందని కాంగ్రెస్ మండిపడింది. "1944 జులై 6న సింగపూర్ రేడియో నుంచి మాట్లాడుతూ, నేతాజీ తొలిసారిగా మహాత్మా గాంధీని 'జాతిపిత' అని సంబోధించారు. కానీ నేటి ప్రధాని మోదీ, ఆ జాతిపిత ఆశయాలను సమాధి చేస్తున్నారు. గాంధీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపే యాలని చూస్తున్నారు. ఉపాధి హామీ పథకం రద్దు చేయడమే ఇందుకు తాజా నిదర్శనం. ఇది గాంధీ వారసత్వాన్ని దెబ్బతీయడమే" అని జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వందేమాతరంపై రచ్చగత నెలలో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రోజంతా చర్చ జరిగింది. ఈ చర్చలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. జాతీయవాదం అంశంపై మాటల యుద్ధం నడిచింది. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ వాద్రా ఈ చర్చలో పాల్గొని బీజేపీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. నెహ్రూ విధానాలను సమర్థించుకుంటూనే, మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. అలాగే బీజేపీ వ్యూహాన్ని కాంగ్రెస్ బయటపెట్టింది. "వచ్చే ఏడాది బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే బీజేపీ ఇప్పుడు వందేమాతరం చర్చను తెరపైకి తెచ్చింది. చరిత్రను వక్రీకరించి ఓట్లు దండుకోవాలని చూస్తోంది. దీనికి రాజకీయ రంగు పులుముతోంది" అని విపక్షాలు ఆరోపించాయి. మరోవైపు కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని అధికార పక్షం ఎదురుదాడి చేసింది.

# అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ



**తిరువనంతపురం, జనవరి 23:** రైల్వే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. (శుక్రవారం) మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేరళలోని తిరువనంతపురం నుంచి ప్రారంభించారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రాంతీయ రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి ఆయన 3 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో సహా నాలుగు కొత్త రైల్ సర్వీసులను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో తెలంగాణకు కేటాయించిన చర్లపల్లి తిరువనంతపురం సూపర్‌ఫాస్ట్ రైలు కూడా ఉంది.ప్రధాని మోదీ జెండా ఊపిన అనంతరం.. తిరువనంతపురం సెంట్రల్ నుంచి రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ప్రారంభమయ్యాయి. తిరువనంతపురం సెంట్రల్ నుంచి తాంబరం, నాగర్‌కోయిల్ (తమిళనాడు) జంక్షన్ నుంచి మంగళూరు(కర్ణాటక) జంక్షన్ మధ్య రైళ్లు నడుస్తున్నాయి. ఇదే సమయంలో తిరువనంతపురం నార్త్ నుంచి చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ ఉదయం 10:45 గంటలకు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేరళ సీఎం పినరయి విజయన్ పాల్గొన్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ రైళ్ల ప్రారంభోత్సవం ప్రాధాన్యం సంతరించుకుంది.చర్లపల్లి (హైదరాబాద్) -- తిరువనంతపురంచర్లపల్లి (హైదరాబాద్) -- తిరువనంతపురం మధ్య ప్రారంభమైన ఈ అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ వారానికి ఒకసారి సర్వీసు అందిస్తుంది. రైలు నంబర్ 17041 ప్రతి మంగళవారం ఉదయం 7:15 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి, మరుసటి రోజు బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు తిరువనంతపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 17042 ప్రతి బుధవారం సాయంత్రం 5:30 గంటలకు తిరువనంతపురం నుంచి బయలుదేరి, గురువారం రాత్రి 11:30 గంటలకు చర్లపల్లి చేరుతుంది.

# ఇరాన్ దిశగా భారీ ఎత్తున అమెరికా బలగాలు ట్రంప్ సంచలన ప్రకటన




**ఇరాన్ :** ఇరాన్‌లో నెలకున్న పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక పెద్ద సైనిక దళం ఇరాన్ దిశగా వెళ్తోందని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగిస్తూనే, సైనిక చర్య ఉండకపోవచ్చని ఆయన ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. గత వారం, ఇరాన్?లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులపై జరిగిన హింసాత్మక అణచివేతపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. నిరసనకారుల మరణశిక్షలను ఇరాన్ నిలిపివేసిందని వైట్‌హౌస్ పేర్కొనడంతో టెహ్రాన్‌పై దాడి చేస్తానన్న బెదిరింపులను ట్రంప్ వెనక్కి తీసుకున్నారు.అయితే, గురువారం మాత్రం మళ్లీ మాట మార్చిన అమెరికా అధినేత.. సైనిక సన్నాహాలు కొనసాగుతున్నాయని ధ్రువీకరించారు. అమెరికా మీడియా నివేదికల ప్రకారం.. గతవారం ఖూూ అబ్రహం లింకన్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాసియాకు తరలించాలని ఆదేశించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరమ్ నుంచి తిరిగి వస్తూ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ 'మేము ఇరానను గమనిస్తున్నాం' అని చెప్పారు. 'మీకు తెలుసు, మేము ముందుజాగ్రత్తగా చాలా నౌకలను ఆ దిశగా పంపుతున్నాం... మేము ఒక పెద్ద సైన్యాన్ని ఇరాన్ వైపు పంపుతున్నాం' అని తెలిపారు.ఏమీ జరగకూడదని తాను కోరుకుంటున్నాను, కానీ మేము వారిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఆ సైనిక దళాన్ని 'ఒక ఆర్మాడా', 'భారీ నౌకాదళం' అని అభివర్ణించారు. రాజకీయ ప్రభావాల కు దూరంగా డబ్ల్యూహెచ పనిచేయనందున తాము తప్పుకుంటున్నట్టు ట్రంప్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇక డబ్ల్యూహెచకు బాకీ పడ్డ మొత్తాల్ని చెల్లించాల్సిన బాధ్యత కూడా తమపై లేదని అమెరికా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. డబ్ల్యూహెచను వీడేముందు బాకీలను చెల్లించాలన్న చట్టబద్ధ నిబంధన ఏదీ లేదని తెలిపాయి2022, 2023 సంవత్సరాల్లో డబ్ల్యూహెచకు అమెరికా ఏకంగా 1.3 బిలియన్ డాలర్లబహుశా దానిని ఉపయోగించాల్సిన అవసరం ఉండకపోవచ్చని అన్నారు. తన బెదిరింపులతోనే ఇరాన్? 837 మంది నిరసనకారుల ఉరిశిక్షలను ఆపివేసిందని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇరాన్?తో మాట్లాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని కూడా ఆయన స్పష్టం చేశారు.నిరసనలకు సంబంధించి తమ మొదటి అధికారిక గణాంకాలను ఇరాన్ బుధవారం వెల్లడించింది. ఇటీవల తగ్గినట్లు కనిపించిన ఈ నిరసనలలో 3,117 మంది మరణించారని అధికారులు తెలిపారు. అయితే, మానవ హక్కుల సంఘాల ప్రకారం.. ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చని అంచనా. ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను బలహీనపరిచే లక్ష్యంతో ఇజ్రాయెల్ గతేడాది జూన్?లో చేపట్టిన 12 రోజుల యుద్ధానికి వాషింగ్టన్ మద్దతు ఇచ్చి, అందులో పాల్గొన్న తర్వాత, ఇరాన్?పై సైనిక చర్య అవకాశాన్ని ట్రంప్ పదేపదే ప్రస్తావిస్తూనే ఉన్నారు.

# డబ్ల్యూహెచ నుంచి తప్పుకున్న అమెరికా! రూ. 2382 కోట్లు బాకీ




**అమెరికా :** ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా తాజాగా వైదొలగింది. డబ్ల్యూహెచ నుంచి తప్పుకుంటా మని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో కాలంగా చెబుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం అధికారికంగా యూఎస్ డబ్ల్యూహెచ నుంచి తప్పుకుంది. ఇప్పటివరకూ ప్రపంచ ఆరోగ్య సంస్థకు అమెరికా 260 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది డబ్ల్యూహెచు అన్ని రకాల నిధుల విడుదలను నిలిపివేసినట్టు అమెరికా వైద్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ డబ్ల్యూహెచ కార్యాలయాల్లో పనిచేస్తున్న అమెరికా సిబ్బందిని కూడా వెనక్కు పిలిపించినట్టు తెలిపింది. అంతేకాకుండా, డబ్ల్యూహెచ ప్రాయోజిత కమిటీలు, వర్కింగ్ గ్రూప్?లు, ఇతర వేదికల్లో పాలుపంచుకోబోమని కూడా తెలిపింది. డబ్ల్యూహెచ్ఓ నుంచి వైదొలగినట్టు ట్రంప్ జారీ చేసిన ఆదేశాల మేరకు యూఎస్ వైద్య శాఖ ఈ ప్రకటన చేసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో డబ్ల్యూహెచ వైఫల్యం, సంస్కరణలు చేపట్టలేకపోవడం, రాజకీయ ప్రభావాల కు దూరంగా డబ్ల్యూహెచ పనిచేయనందున తాము తప్పుకుంటున్నట్టు ట్రంప్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇక డబ్ల్యూహెచకు బాకీ పడ్డ మొత్తాల్ని చెల్లించాల్సిన బాధ్యత కూడా తమపై లేదని అమెరికా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. డబ్ల్యూహెచను వీడేముందు బాకీలను చెల్లించాలన్న చట్టబద్ధ నిబంధన ఏదీ లేదని తెలిపాయి2022, 2023 సంవత్సరాల్లో డబ్ల్యూహెచకు అమెరికా ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల నిధులను సమకూర్చింది. యూఎస్ తప్పుకున్న నేపథ్యంలో డబ్ల్యూహెచ పై ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య సంబంధిత కార్యక్రమాలపై అధిక ప్రభావం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్ బైక్ టాక్సీలకు కోర్టు అనుమతి




**బెంగళూరు :** నగరవాసులకు కర్ణాటక హైకోర్టు ఊరటకలిగించే తీర్పునిచ్చింది. బెంగళూరు సహా రాష్ట్రవ్యాప్తంగా బైక్ టాక్సీలకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రయాణికులకే కాకుండా.. బైక్ టాక్సీ నడిపే నిరుద్యోగ యువతకు కూడా ఎంతో మేలు చేస్తుంది. బైకులు నడిపే కెప్టెన్లు ఇకపై చట్టబద్ధంగా బైకులు నడుపుకోవచ్చు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం జోషితో కూడిన ధర్మాసనం వాహనదారులకు అనుకూలంగా శుక్రవారం తీర్పునిచ్చింది.బైకు టాక్సీలు చెల్లుబాటు కావంటూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. బైకులు టాక్సీలుగా కొనసాగేందుకు.. అంటే మనుషుల్ని రవాణా చేసేందుకు పనికిరావని, వాటిని రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై గత ఏడాది ఏప్రిల్ లో హైకోర్టు ఒక తీర్పునిచ్చింది. దీని ప్రకారం.. బైకుల్ని టాక్సీలుగా వాడకూడదని ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఉబర్ సహా పలు సంస్థలు తిరిగి కోర్టును ఆదేశించాయి. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం బైకుల్ని కూడా టాక్సీలుగా పరిగణించాలని ప్రభుత్వానికి నేడు ఆదేశాలు జారీ చేసింది. మోటారు వాహన చట్టం ప్రకారం.. బైకుల్ని టాక్సీలుగా నడిపేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులివ్వాలని సూచించింది.కొత్త దరఖాస్తుల్ని కూడా తీసుకోవాలని, అనుమతులిచ్చేముందు బైకుల పనితీరు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర ప్రమాణాల్ని పరిశీలించాలని సూచించింది. టాక్సీగా నడిపే ప్రతి బైకును రిజిష్టర్ చేయాలని ఆదేశించింది. ఈ తీర్పు విషయంపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. ఇప్పటికే ఈ విషయంలో ప్రభుత్వం ప్రమాణాల్ని పాటిస్తోందని, తమ పాలసీ అనుకూలంగా ఉందని, కొత్త పాలసీ అవసరం లేదని వ్యాఖ్యానించింది.

# జనగణనకు రంగం సిద్ధం ఏప్రిల్ 1 నుంచి తొలిదశ




**ఢిల్లీ, జనవరి 23:** దేశ వ్యాప్తంగా జనగణనకు 2026 )రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్? 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్గెజిట్ విడు దల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది.కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి( చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# రిపబ్లిక్ డే వేడుకలు జరగనివ్వమంటూ ఖలిస్థానీ ఉగ్రవాది యాక్షన్

**ఢిల్లీ :** దేశ రాజధానిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో.. శాంతి, భద్రతలకు విఘాతం కలిగించేలా బెదిరింపులకు పాల్పడుతున్న ఖలిస్థానీ ఉగ్రవాదిపై ఢిల్లీ పోలీసులు యాక్షన్ తీసుకున్నారు. ముఖ్యంగా భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న 'సిక్కు ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జే) నేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్?పై ఢిల్లీ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.కుట్రలు.. బెదిరింపులు.. పోలీసుల నిఘా!అసలు గొడవ పన్నూల్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఓ ఆడియోతో మొదలైంది. ఢిల్లీలోని రోహిణి, దాబ్రి వంటి ప్రాంతాల్లో తమ స్లీపర్ సెల్స్ ద్వారా ఖలిస్థానీ అనుకూల పోస్టర్లు అతికించామని పన్నూన్ ఆ వీడియోలో ప్రగల్భాలు పలికాడు. ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా.. ఎక్కడా అలాంటి పోస్టర్లు కనిపించలేదు. అయితే ఇదంతా కేవలం భయాందోళనలు సృష్టించేందుకే అతడిలా చేశాడని గుర్తించిన అధికారులు అతడిపై చర్యలకు దిగారు. ఈక్రమంలోనే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 196, 197, 152, 61 కింద అతనిపై కేసులు నమోదు చేశారుక్రొయేషియాలో రెచ్చగొట్టే చర్యలు.. భారత జెండాకు అవమానం!ఒకవైపు భారత్‌లో బెదిరింపులు చేస్తూనే..

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మహిళా శక్తికి ఐద్వా చిరునామా కావాలి !

మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్ధనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే....అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు. అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషాధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయటపటడం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముందు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి.ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడేయాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబోతున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కలువివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనే కాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించే స్థాయికి రావాలి. అంతా కలిసి ఐక్యంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవడమే కాకుండా, సమస్యలపై పోరాడే శక్తి ఉందని నిరూపించాలి. ఈ మహాసభలు అలాంటి ఉత్సాహాన్ని ఇస్తాయని సగటు మహిళకు ధైర్యం ఇచ్చేలా చేయాలి. ఎందుకంటే దేశ వ్యాప్తంగా అనేక అంశాలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐద్వాకు ఉంది. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగాల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. సోషల్ మీడియాలో స్త్రీ వ్యక్తిత్వ హననం జరగకుండా నిలబడాలి. సమస్య ఏదైనా ఐద్వా పోరాడుతుందన్న



సందేశం రావాలి. ఎందుకంటే వివిధ రంగాల్లో ఉన్న మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ తరపున మాట్లాడే వాళు లేక చాలా మంది మహిళలు ఒంటరిగా బాధపడుతున్నారు. అలాంటి వారికి ఐద్వా గొంతుక కావాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవరసం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతున్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్లు హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువుకున్న కార్పోరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటాంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

# సీమ ఎత్తిపోతలతోనే సమస్యకు పరిష్కారం



## శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న డిమాండ్

**తిరుపతి,జనవరి23:** రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన పోతిరెడ్డిపాడు పాదయాత్రకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ‘రాయలసీమ ఎత్తిపోతల పథక సాధన సమితి డిమాండ్ చేసింది. ఇందుకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి, రాయలసీమ అవసరాల కోసం హక్కుగా అందాల్సిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించింది. రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించాలని తదితర అంశాలను ఇటీవలి సమావేశంలో ఆమోదించారు. 40 ఏళ్ల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటీవల తిరుపతిలో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ గోష్టిలో పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, సామాజిక మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్‌పై బిజెపి మౌనం వహించడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. 2023లో తాగునీటి అవసరాల కోసం జగన్ హయాంలో రూ.3285 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభిస్తే ఇందులో రూ.1000 కోట్లు ఖర్చు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేసిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని, దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి రాయలసీ మకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారి రాజకీయ లబ్ధికో సం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలోనే ‘రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఇందులో వైకాపా, సిపిఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

# వనజ గ్రామంలో విషాద ఘటన

## ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య

**పార్వతీపురం,జనవరి23:** జయ్యమ్మవలస మండలం వనజ గ్రామంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం కలకలం రేపింది. గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం మీనక మధు (35), ఆయన భార్య సత్యవతి (30), వారి కుమార్తె ఆయోస (6), నాలుగు నెలల పసికందు మోష మృతి చెందారు. చిన్నారుల అమాయక ముఖాలు, తల్లిదండ్రుల నిర్జీవ దేహాలు ఒకే ఇంట్లో కనిపించడంతో అక్కడికి చేరుకున్నవారందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక, వ్యక్తిగత ఒత్తిళ్లు కారణమై ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో వనజ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

పసి పిల్లల భవిష్యత్తు ఇలా ముగిసిపోవడం తట్టుకోలేకపోతున్నాం అంటూ గ్రామస్తులు కన్నీటితో వాపోయారు. పరస్పర సహకారం, మానవీయ సంభాషణలు లేకపోతే ఒంటరితనం ఎంతటి ఘోరాలకు దారి తీస్తుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తుంది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఈ ఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి తగిన న్యాయం, సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మేడారంలో జనజాతర




## భారీగా తరలి వస్తోన్న జనం

## ప్రత్యేక రైళ్లను నడపనున్న దక్షిణమధ్య రైల్వే

**వరంగల్,జనవరి23:** సమ్మకక్క సారలమ్మ జాతరకు మేడారం జనసంద్రంగా మారుతోంది. జాతర ప్రారంభానికి ముందు జనం తండోపతండాలుగా వస్తున్నారు. వాహనాల రద్దీ పెరిగింది. ఇప్పటికే ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇప్పుడు దక్షిణమధ్య రైల్వే కూడా వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, కాజీపేటల వరకు ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు దక్షిణమధ్య రైల్వే మేడారం జాతర ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నడుపనుంది. రాష్ట్రంలోని సికింద్రాబాద్, మంచిర్యాల్, సిరిపూర్‌కాగజ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాల నుంచి మేడారం జాతర ప్రత్యేక రైళ్లు వరంగల్, కాజీపేటల వరకు నడుస్తాయని దక్షిణమధ్య రైల్వే ముఖ్య పౌరసంబంధాల అధికారి ఎ.శ్రీధర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు నడిచే మేడారం జాతర ప్రత్యేక రైళ్లు పూర్తిగా అన్ రిజర్వ్‌డ్ జనసాధారణ రైళ్లని జాతర వెళ్లే భక్తులు ఈ రైళ్లను వినియోగించుకోవాలని కోరారు. ఇవి ఆయా మార్గాల్లోని అన్ని స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. ఈనెల 28, 30, ఫిబ్రవరి 1 తేదీల్లో సికింద్రాబాద్ -మంచిర్యాల్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు కాజీపేట మీదుగా కాజీపేట మీదుగా నడుస్తాయి. సికింద్రాబాద్- మంచిర్యాల్ రైలు(07495) ఉదయం 5.45 గంటలకు సికిందరాబాద్‌లో బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 1.30 గంటలకు మంచిర్యాల్ చేరుకుంటుంది. తిరిగి అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మంచిర్యాల్-సికిందరాబాద్ రైలు (07496) మంచి ర్యాల్‌లో బయలుదేరి రాత్రి 8 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికిందరాబాద్ చేరుకుంటుంది. నెల 29, 31 తేదీల్లో సికింద్రారాబాద్-సిరిపూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ మేడారం (07497/07498) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి, ఈ తేదీలలో మేడారం జాతర ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి ఉదయం ఉదయం 5.45 గంటలకు బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 2 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్ చేరుకుంటాయి. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్‌లో బయలుదేరి రాత్రి 7.45 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటాయి. నిజామాబాద్-వరంగల్- నిజామాబాద్ మేడారం జాతర ప్రత్యేక రైళ్లు (07498/07499) ఈ నెల 28 నుంచి 31 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు నిజామాబాద్‌లో ఉదయం 7.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2.40 గంటలకు వరంగల్‌లో బయలుదేరి అదే రాత్రి 10.30 గంటలకు నిజామాబాద్ చేరుకుంటాయి. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఖమ్మం-కాజీపేట- ఖమ్మం మేడారం ప్రత్యేక రైళ్లు (07503/07504) ఉదయం 10 గంటలకు ఖమ్మంలో బయలుదేరి మధ్యాహ్నం 12.50 గంటలకు కాజీపేట చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాజీపేటలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ఖమ్మం చేరుకుంటాయి. ఆదిలాబాద్-కాజీపేట (07501)మేడారం జాతర ప్రత్యేక రైలు ఈ నెల 28న రాత్రి 11.30 గంటలకు ఆదిలాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు (29 తేదీ) ఉదయం 11.45 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. అలాగే కాజిపేట-ఆదిలాబాద్ (07502)మేడారం ప్రత్యేక రైలు ఈ నెల 29వ తేది మధ్యాహ్నం 1.15 గంటలకు కాజీపేటలో బయలుదేరి మరుసటి రోజు (30వ తేదీ) తెల్లవారు జామున 4 గంటలకు ఆదిలాబాద్ చేరుకుంటుంది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# బంగ్లాదేశ్ విషయంలో జైషా సంప్రదింపులు



2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా కఠిన చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారని ఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే విషయంపై ఐసీసీ చైర్మన్ దుబాయ్ వేదికగా సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించాయి. బంగ్లాలో హిందువులపై నేరాలు పెరిగిన వేళ బీసీసీఐ సూచనతో ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ 2026 జట్టు నుంచి కేకేఆర్ తొలగించింది. అప్పటినుంచి భారత్‌పై బీసీబీ అక్కసు పెంచుకుంది. తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయనీ టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ వెలుపల శ్రీలంకలో నిర్వహించాలని కోరగా ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. భారత్‌లో బంగ్లా జట్టు, మ్యాచ్ వేదికలకు బీసీబీ చెప్పినట్లు ఎలాంటి ముప్పు గుర్తించలేదని ఐసీసీ పేర్కొంది. ఐసిసి విజ్ఞప్తిని తిరస్కరించిన తర్వాత స్పందించిన బీసిబీ చీఫ్ అమినుల్ ఇస్లాం భారత్‌లో ఆడలేమని మరోసారి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఐసీసీ చీఫ్ జైషా నిర్ణయం ఏ నిర్ణయం తీసుకుంటారోన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# రోహిత్ ఖాతాలో మరో అరుదైన ఘనత!

భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కీర్తికిరీటంలో మరో అరుదైన మైలురాయి చేరింది. ముంబైలోని అజింక్య డీవై పాటిల్ యూనివర్సిటీ తమ 10 స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా రోహిత్ శర్మకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. క్రికెట్ రంగానికి ఆయన చేసిన అసమాన సేవలు, అద్భుతమైన నాయకత్వ పటిమను గుర్తిస్తూ విశ్వవిద్యాలయం ఈ గౌరవాన్ని అందించింది.యూనివర్సిటీ ప్రెసిడెంట్, ఛాన్సలర్ డాక్టర్ అజింక్య డీవై పాటిల్ సమక్షంలో ఈ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 'అభిమానులు ఆయనను క్రికెట్ 'హిట్‌మ్యాన్'గా పిలుచుకుంటారు, కానీ ఈ రోజు రోహిత్ శర్మ జీవితంలో ఒక భిన్నమైన మైలురాయి. పట్టుదల, వ్యూహరచన వంటి విలువలకు రోహిత్ నిదర్శనం. 2026 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులకు ఆయన ప్రయాణం ఒక గొప్ప స్ఫూర్తి' అని పేర్కొంది.38 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవలే టెస్టులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. వన్డే ఫార్మాట్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఐదు ఐపీఎల్ టైటిళ్లను అందించి, లీగ్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచారు.రోహిత్ నాయకత్వంలో టీమ్ ఇండియా 2024 టీ20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలను కైవసం చేసుకుని ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటింది. విరాట్ కోహ్లీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రోహిత్.. భారత వైట్ బాల్ క్రికెట్ శైలిని పూర్తిగా మార్చేశారు. జట్టులో దూకుడును పెంచడంతో పాటు ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్టేడియంలో ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రశాంతంగా ఉంటూ నిర్ణయాలు తీసుకోవడం రోహిత్ శర్మ ప్రత్యేకత. రోహిత్ శర్మకు ఈ డాక్టరేట్ దక్కడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# భారత్‌కు రాకపోతే బంగ్లాదేశ్‌కు రూ.240 కోట్ల నష్టం!

భారత్ వేదికగా జరిగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ)స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని లేదంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని తేల్చేసింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీబీ ప్రకటించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగేందుకు మార్గం సుగుమమైంది. త్వరలోనే ఈ వ్యవహారంపై ఐసీసీ అధికారిక ప్రకటన చేయనుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అనాలోచిత నిర్ణయంతో ఆ దేశ క్రికెట్ మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న ఈ నిర్ణయంతో బీసీబీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటే ఆ దేశ బోర్డు రూ. 240 కోట్ల వరకు నష్టపోయే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ కరెన్సీలో ఇది దాదాపు రూ.325 కోట్లతో సమానం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ సభ్య దేశాలకు ఏటా ఇచ్చే ఆదాయ వాటాలో బంగ్లాదేశ్‌కు రావాల్సిన మొత్తాన్ని నిలిపేసే అవకాశాలు ఉన్నాయి. ఇది ఆదేశ క్రికెట్ బోర్డును స్తంభింపజేసే ప్రమాదం ఉంది.ఐసీసీ నుంచి రావాల్సిన బ్రాడ్ కాస్టింగ్ ఆదాయంలోని వాటాతో పాటు మొత్తం 60 శాతం ఆదాయాన్ని కోల్పోనుంది. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీలను బహిష్కరిస్తే ఆ జట్టు స్పాన్సర్లు కూడా తప్పుకోనున్నారు. ఇది ఆ దేశ క్రికెట్ బోర్డు ఆర్థిక స్థితిని దెబ్బతీయనుంది.బంగ్లాదేశ్ తాజా నిర్ణయంతో ఆగస్ట్, సెప్టెంబర్‌లో భారత్‌తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ కూడా రద్దు కానుంది. ఈ సిరీస్ ద్వారా బీసీబీకి బ్రాడ్ కాస్టింగ్ రైట్స్ ద్వారా భారీ ఆదాయం సమకూరే అవకాశం ఉండేది. ఇతర జట్లతో 10 మ్యాచ్‌లు ఆడటం ద్వారా వచ్చే ఆదాయం భారత్‌తో జరిగే ఒక సిరీస్‌లోనే లభిస్తుంది. ఇప్పుడు అది కూడా బంగ్లా క్రికెట్ బోర్డు కోల్పోనుంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారుడు ఆసిఫ్ నస్రుల్ భారత్‌కు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. ఈ విషయమై మాజీ క్రికెటర్లు అతన్ని కలిసినా ప్రయోజనం లేకపోయింది. సీనియర్ ఆటగా÷–లెవరూ ఈ వ్యవహారంపై మాట్లాడటం లేదు. ముఖ్యంగా తమీమ్ ఇక్బాల్ వంటి గొప్ప ఆటగాళ్లకే గౌరవం దక్కని పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని వారు భావిస్తున్నారు. ప్రపంచకప్ ఆడకపోయినా.. ఆటగాళ్లక ు మ్యాచ్ ఫీజులు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లకు డబ్బు ఒక్కటే లక్ష్యం కాదు. ప్రపంచ వేదికపై తమ నైపుణ్యాలను నిరూపించుకోవడమే ముఖ్యం. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిర్ణయంపై బంగ్లా ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నారు. రాజకీయ కారణాలతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం .. ఆ దేశ క్రికెట్‌ను చాలా ఏళ్ల పాటు వెనక్కి నెట్టివేస్తుందని క్రికెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



# బుమ్రా, అక్షర్ పటేల్ ఆడటం లేదు

- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ప్రభావం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఈ మ్యాచ్ నుంచి బుమ్రాకు విశ్రాంతి కల్పించామని చెప్పిన సూర్య.. గాయంతో అక్షర్ పటేల్ దూరమయ్యాడని పేర్కొన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇక్కడ అప్పుడే మంచు కురుస్తోంది. మేం ఈ మధ్య కాలంలో లక్ష్యాన్ని ఛేజ్ చేయలేదు. అందుకే ఇప్పుడు ఛేజింగ్ చేయాలనుకుంటున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. మేం ఆడే ప్రతీ మ్యాచ్‌లోనూ.. అన్ని విభాగాల్లో మెరుగవ్వడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ మ్యాచ్‌లో కూడా అన్ని రంగాల్లో అలాగే రాణించడానికి ప్రయత్నిస్తాం. మా తుది జట్టులో రెండు మార్పులు జరిగాయి. అక్షర్ పటేల్‌కు గత మ్యాచ్‌లో గాయమైంది. బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పిచాం.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేయాలనుకున్నామని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అన్నాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. మైదానంలో అప్పుడే మంచు కురుస్తుంది. పరిస్థితి మాకేమి అంత అనుకూలంగా మారుతుందని నేను అనుకోవడం లేదు. స్వదేశీ పరిస్థితుల్లో ఇలాంటి నాణ్యమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, ప్రతీసారి ఎంతో కొంత నేర్చుకోవాల్సి ఉంటుంది. మేం కూడా నేర్చుకున్నాం. ముఖ్యంగా భారత బ్యాటర్లు ఇన్నింగ్స్ మొత్తం బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డారు. బౌలింగ్‌లో మేం ఏం చేయాలో ఇప్పుడు మాకు అర్థమైంది. మా ప్రణాళికల విషయంలో మేం మరింత స్పష్టంగా ఉండి, వారిని కట్టడి చేయడానికి ప్రయత్నించాలి. మా జట్టులో మూడు మార్పులు జరిగాయి. రాబర్ట్‌సన్ స్థానంలో సీఫెర్ట్, క్రిస్టియన్ క్లార్క్ స్థానంలో జక్ ఫోల్క్స్, జేమీసన్ స్థానంలో మాట్ హెన్రీ జట్టులోకి వచ్చారు.'అని మిచెల్ సాంట్నర్ చెప్పుకొచ్చాడు.

# రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ ఐదో డబుల్ సెంచరీ !



ముంబై స్టార్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి భారత దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. స్థిరమైన బ్యాటింగ్‌తో నమ్ముకున్న జట్టు విశ్వాసాన్ని నిలబెట్టాడు. 2025–26 రంజీ ట్రోఫీ ఆరో రౌండ్‌లో హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంబచరీతో దుమ్మురేపాడు. తన ఆట తీరుతో ముంబైని పటిష్ట స్థితిలో ఉంచాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై జట్టు పేలవమైన ఆరంభాన్ని పొందింది. జట్టు 82 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది, ఒత్తిడి స్పష్టంగా ఉంది. ఆ సమయంలో, సర్ఫరాజ్ ఖాన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను మొదట తనను తాను సంయమనంతో ఉంచుకున్నాడు, తరువాత తన సహజ దూకుడు ఆటతో పరుగులు సాధించడం ప్రారంభించాడు.మొదటి రోజు ఆట ముగిసే సమయానికి సర్ఫరాజ్ 142 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండో రోజు కూడా అతని బ్యాటింగ్ అదే ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. అతను కేవలం 206 బంతుల్లోనే తన డబుల్ సెంచరీని చేరుకున్నాడు. చివరికి అవుట్ అయ్యే ముందు, సర్ఫరాజ్ 219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో సహా 227 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.సర్ఫరాజ్ ఔటైన తర్వాతే హైదరాబాద్ బౌలర్లకు కొంత ఊరట లభించింది. ఈ ఇన్నింగ్స్‌తో ముంబై జట్టు 560 పరుగులు చేసింది. హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు ఈ మ్యాచ్ అంతగా మంచిది కాదు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు.దీనితో, సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్–క్లాస్ క్రికెట్‌లో ఐదు డబుల్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు దేశీయ క్రికెట్‌లో అతని స్టామినాను ప్రతిబింబిస్తాయి. ప్రస్తుత రంజీ సీజన్‌లో కూడా అతను అద్భుతంగా రాణించాడు.

# బుమ్రా గాయంపై ఊహాగానాలు!

భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో జస్ప్రీత్ బుమ్రాను తొలగించారు. అతని స్థానంలో హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. బుమ్రాను తప్పించడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌కు ముందు భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్ గాయపడ్డాడా అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. గత బుధవారం నాగ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని మొదటి టీ20 లో బుమ్రా భారత ప్లేయింగ్ టీఎలో భాగమవడం గమనించదగ్గ విషయం. అయితే, ఆ మ్యాచ్‌లో అతనికి వికెట్ దక్కలేదు. అతను తన పూర్తి నాలుగు ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. అతను మూడు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు, ఇది అతని గాయం గురించి ప్రశ్నలను లేవనెత్తింది. రాయ్‌పూర్‌లో టాస్ తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చామని, ప్లేయింగ్ 11లో లేదని ప్రకటించాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. అతను టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశానికి కీలక ఆటగాడిగా ఉంటాడు. హర్షిత్ రాణాతోపాటు, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చాడు.

మొదటి టీ20లో గాయ పడి మైదానం నుంచి నిష్క్రమించిన అక్షర్ పటేల్ స్థానంలో కుల్దీప్ వచ్చాడు.

ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో టీం ఇండి యా 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడం గమనిం చదగ్గ విషయం. మొదట బ్యాటింగ్ చేసిన టీం ఇండి యా 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది.

ఇది టీ20ల్లో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన అత్యధిక స్కోరు. దీనికి ప్రతిస్పందనగా, కివీస్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది.

తద్వారా, మెన్ ఇన్ బ్లూ జట్టు తొలి టీ20ని గెలుచుకుని సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది.

# ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పిన కీర్తి సురేశ్

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన డెడికేషన్‌తో మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఒక సినిమా కోసం ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. డబ్బింగ్ స్టూడియోలో కాస్త అలసిపోయినట్లుగా ఉన్న ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ.. "9 గంటల డబ్బింగ్ తర్వాత నా పరిస్థితి ఇది" అని పేర్కొంది. ఈ పోస్ట్ ఆమె పని పట్ల చూపే నిబద్ధతను తెలియజేస్తోంది. తన పాత్రలకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం కీర్తి సురేశ్ ప్రత్యేకత. 'మహానటి' చిత్రంలో సావిత్రి పాత్రకు తమిళం, తెలుగు భాషల్లో ఆమె చెప్పిన డబ్బింగ్ సినిమాకు ప్రాణం పోసి, జాతీయ అవార్డును సాధించిపెట్టింది. ఇటీవల వచ్చిన 'కల్కి 2898 ఏడీ'లో 'బుజ్జి' అనే ఏఐ క్యారెక్టర్‌కు ఏకంగా 5 భాషల్లో వాయిస్ అందించి తన విలక్షణతను చాటుకుంది. ఆమె వాయిస్ మాడ్యులేషన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్దన' చిత్రంలో నటిస్తోంది. తమిళంలో ఓ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తుండగా, హిందీలో 'అక్కా' అనే రివెంజ్ థ్రిల్లర్ సిరీస్‌లో కనిపించనుంది. ఇక మలయాళంలో నటిస్తున్న 'తొట్టం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతుండగా, ఇందులో కీర్తి మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించనుందని సమాచారం. 'ది రైడ్' వంటి అంతర్జాతీయ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన వీ యాక్షన్ డిజైన్ టీమ్ ఈ చిత్రానికి స్టంట్స్ అందిస్తుండటం విశేషం. 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు.







# లోకేశ్ కు ఎన్టీఆర్ విషెస్

టీడీపీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేశ్ బావ, సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా బర్త్ డే విషెస్ తెలిపారు. ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టిన రోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. ఈ ఏడాది మీకు మరో అద్భుతమైన సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని ట్వీట్ చేశారు.



# మెగా ఫ్యాన్స్‌కు ట్రీట్.. 'శశిరేఖ' వీడియో సాంగ్


మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా నుంచి విడుదలైన ఈ మెలోడీ సాంగ్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్ స్టార్ నయనతార మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు ప్రాణం పోశాయి. భీమ్స్, మధుప్రియ ఆలపించిన ఈ గీతానికి భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఈ ఫుల్ వీడియో సాంగ్ విడుదల మెగా అభిమానులకు మంచి ట్రీట్ అని చెప్పాలి.

# పెద్దిలో మృణాల్ స్పెషల్ సాంగ్

'సీతా రామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఓ భారీ చిత్రంలో ప్రత్యేక గీతంలో అలరించనున్నారనే వార్తలు ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో ఆమె ఓ ఐటెం సాంగ్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది.

ఈ పాట కోసం చిత్ర నిర్మాతలు ఇప్పటికే మృణాల్‌ను సంప్రదించారని, ఇది ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె వెంటనే అంగీకరించినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతాన్ని భారీ హంగులతో, అద్భుతమైన సెట్‌లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ హుషారైన ట్యూన్‌ను సిద్ధం చేశారని ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో అగ్ర కథానాయికలు ప్రత్యేక గీతాల్లో నటించడం ఒక ట్రెండ్‌గా మారింది. తక్కువ రోజుల కాల్షీట్లకు భారీ పారితోషికం లభించడంతో పాటు, యువతలో ఇలాంటి పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోయిన్లు ఐటెం సాంగ్స్‌కు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మృణాల్ హిందీ, తెలుగు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రానున్న పాన్ వరల్డ్ చిత్రంలో కూడా ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.





# ఎట్టకేలకు విడుదలవుతున్న అనుపమ పరమేశ్వరన్ 'లాక్ డౌన్'

యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ డ్రామా 'లాక్‌డౌన్' విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు "ప్రతి విరామానికి ఒక అర్థం ఉంటుంది.. జనవరి 30న లాక్‌డౌన్ చిత్రం థియేటర్లలోకి వస్తోంది" అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. వాస్తవానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 5నే విడుదల కావాల్సి ఉండగా, చెన్నైతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, 'దిత్వా' తుపాను ప్రభావం కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత డిసెంబర్ 12న విడుదల చేయాలని భావించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అది కూడా సాధ్యపడలేదు. ప్రేక్షకుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంటూ అప్పట్లో లైకా సంస్థ సినిమాను వాయిదా వేసింది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ నెలాఖరున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ 'అనిత' అనే పాత్రలో కనిపిస్తుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఇబ్బందులు పడుతూ, బయట అప్పుల కోసం ప్రయత్నించే ఓ యువతి కథగా ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చార్లీ, నిరోషా, లివింగ్‌స్టన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన్ఆర్ రఘునందన్, సిద్ధార్థ్ విపిన్ సంగీతం అందించగా, ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మార్చి తొలి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉంటూనే... తన సినీ ప్రయాణాన్ని కూడా కొనసాగిస్తున్నారు. 'ఓజీ' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న పవర్ స్టార్ ప్రస్తుతం హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత పవన్ కల్యాణ్ దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో మరో భారీ ప్రాజెక్ట్ లైనప్‌లో ఉంది. ఈ చిత్రాన్ని 'జైత్ర రామ మూవీస్' బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తుండగా, వక్కంతం వంశీ కథను అందిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై పవన్ ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్డేట్ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం అవుతోంది. మార్చి తొలి వారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.